## కాంగ్రెస్‌ను నమ్మి..

# కష్టాలు తెచ్చుకోవద్దు

- కర్ణాటక ప్రజలు నమ్మి అధికారం ఇస్తే.. నరకం చూపుతున్నరు
- ఆచరణలో అమలుకాని ఆరు గ్యారంటీలతో మోసగించాలని వస్తున్నరు
- 60 ఏండ్లు అధికారం ఇస్తే ఏం చేయనోళ్లు.. ఇప్పుడు చేస్తారంటే నమ్మాలా..?
- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే.. వృథా అవుతుంది
- అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే.. బీఆర్‌ఎస్ పార్టీకి పట్టంకట్టాలి
- మహేశ్వరం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి




నృత్యాలతో స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు, రోడ్డు షోలో మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, నవంబర్ 24 : ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు మండలంలోని నేదునూరు, మాన్య గూడ, దాసర్లపల్లి తండా, దాసర్లపల్లి, ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, ఊట్లపల్లి, సార్లరావులపల్లి, దెబ్బడ గూడ, కందుకూరు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పడరాని పాట్లు పడుతున్నదని చెప్పారు. ఆచరణలో అమలు కాని హామీలను గుప్పిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ఇస్తున్న ఆరు గ్యాంటీలను నమ్మి కష్టాలను తెచ్చుకోవద్దని ప్రజలకు సూచించారు. కర్నాటక ప్రజలు అధికారాన్ని అప్పగిస్తే.. ప్రజలకు నరకం చూపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ.. కర్ణాటకలో మోసం చేసినట్లు తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దేశం మొత్తం తెలంగాణ మోడల్ అంటుంటే.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం కర్నాటక మోడల్‌గా అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. 60 ఏండ్లు అధికారం ఇస్తే ఏం చేయనోళ్లు.. ఒక్క చాన్స్ ఇస్తే ఏం చేస్తారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు గొప్పలు చెబుతున్నారని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి ఇచ్చింది గుండు సున్నా అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఓటర్లను కొనుగోలు చేయడానికి డబ్బు సంచులు చేత బట్టుకొని తిరుగుతున్నారని, వారికి ఓటేస్తే మీ విలువైన ఓటు వృథా అవుతుందని సూచించారు. రాష్ట్రానికి మరోమారు సీఎం కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిలకమర్రి నర్సింహ, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, గణేశ్ రెడ్డి, ఆనేగౌని అంజయ్యగౌడ్, సర్గారి బాల్‌రెడ్డి, జంబుల కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ, సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, పాలెమోని బాలమణి అశోక్, రాంచంద్రారెడ్డి, మహేశ్, రజిత, ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్‌లు యాదిరెడ్డి, జంగయ్య, రాములు, గోవర్ధన్ నాయక్, మాజీ డైరెక్టరు జిట్టె రాజేందర్‌రెడ్డి, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, సామ ప్రకాశ్‌రెడ్డి, ఉన్ని వెంకటయ్య, సాలిపేట అమరేందర్‌రెడ్డి, చిర్ర సాయిలు, దేశం కృష్ణారెడ్డి, బర్కం వెంకటేశ్, యూత్ నాయకులు కొలను విష్నేశ్వర్‌రెడ్డి, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకం అందని ఇల్లులేదు

- ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నరు
- డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్



చిలకలగూడ మజీదు వద్ద ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ తదితరులు

సికింద్రాబాద్, నవంబర్ 24 : సికింద్రాబాద్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదం తమకే ఉన్నదని డిప్యూటీ స్పీకర్, బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని చిలకలగూడలో బడే మజీదు, చోటే మజీదు, వారాసిగూడ కౌరర్ మజీద్‌ల వద్ద పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం సోదరులను కలిసి ఓట్ల వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉన్నామని చెప్పారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలను అందించామన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమ, శైలజ, పద్మారావుగౌడ్ తనయులు కిరణ్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, నాయకులు సుంకురాంచందర్, బాబా, మునావర్, కంది నారాయణ, శ్రీకాంత్, బండారి మహేందర్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిని.. 9వేల కోట్లతో అభివృద్ధి చేశా




కాలనీ వాసుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న విప్ గాంధీ, చిత్రంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు

*మరో అవకాశం ఇవ్వండి.. ఇంకా చేస్తా*

- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఏకగ్రీవ తీర్మానం చేసిన కాలనీల అసోసియేషన్లు

మియాపూర్ , నవంబరు 24 : రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గంగానే కాకుండా ఐటీ రంగంలో దేశంలోనే 40శాతం ఉద్యోగాల కల్పనలో ప్రపంచ గుర్తింపు పొందిన శేరిలింగంపల్లి ఇదే సంప్రదాయాన్ని కొనసాగించాలంటే.. అధిక మెజార్టీతో గెలవాల్సింది కారేనని విప్, నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ఏ ఇతర పార్టీకి ఇంతటి పురోగతిని చూపించే కనీస ప్రణాళిక కూడా లేదని, వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్‌లకు చెందిన బాలకృష్ణ నగర్, పాపారాయుడు నగర్, రామారావునగర్ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి విప్ గాంధీ శుక్రవారం ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల సంఘాలు తమ సంపూర్ణ మద్దతు గాంధీకేనని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ ఏండ్ల తరబడి పాలించిన గత ప్రభుత్వాల హయాంలో శేరిలింగంపల్లి పూర్తిగా కుంటుపడిందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన కేవలం పదేండ్లలోనే రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, విశేష అభివృద్ధితో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉన్నదన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు కొనసాగించుకునేందుకు మూడోసారి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని, ఇంతకు మించిన అభివృద్ధిని చూపుతానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం ప్రతి గడపను అందాయని, తద్వారా ప్రజలలో ఎంతో సంతోషం, సంతృప్తి నెలకొన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## మరొక్క మారు.. కేసీఆర్ సర్కార్

ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన టీటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాయితులసీ



సాయితులసీకి బీఆర్‌ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్/ జీడిమెట్ల, నవంబర్ 24 : టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, జీడిమెట్ల అపురూప కాలనీకి చెందిన మద్దూరి సాయితులసీ శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ ఆమెకు పార్టీ కండువాకప్పి, సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చిన సాయితులసీ బీఆర్‌ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మరొక్క మారు కేసీఆర్ సర్కార్ అనే నినాదంతో ప్రజలు బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలందరు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని, విపక్ష పార్టీలు చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసేందుకు ప్రజలు మానసికంగా సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరిష్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజు, మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నాయకులు ఎంఎస్.వాసు, వారాల వినోద్‌కుమార్, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దీవెనలతో ఘన విజయం ఖాయం

ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్



చంద్రానగర్ బస్తీలో ప్రచారం నిర్వహిస్తున్న ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

హిమాయత్‌నగర్, నవంబర్ 24 :ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూస్తే.. భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తాననే నమ్మకం పెరిగిందని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు. గత పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ప్రగతిని చూసి ప్రజలు ముక్త కంఠంతో బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తామని చెప్పుతున్నారని అన్నారు. శుక్రవారం చంద్రానగర్, ముత్యాలబాగ్, బగ్గీఖాన, హిమాయత్‌నగర్ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి, జి.రామన్‌గౌడ్, అశోక్‌కుమార్, నందు, ప్రభాకర్‌గౌడ్, గణేశ్, శ్రీనాథ్, రాజేంద్రప్రసాద్, కృష్ణయాదవ్, అనీష్, మహేశ్, జైస్వాల్, శారద, మల్లేశ్, జక్కి, సాయి, కొండయ్య, పూజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.